


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 5 నవంబర్ 2024 5 పేజీలు




## అంధకారంలో ప్రభుత్వ

# పాఠశాల విద్యార్థుల విద్యాభ్యాసం

- ప్రభుత్వ పాఠశాలలంటే సమస్యలకు నిలయంగా మారాయి
- ఇంటర్నేషనల్ విద్యావిధానం అందిస్తామన్నా సిఎం
- మౌలిక సౌకర్యాలు కల్పించడంలో విఫలం
- అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్**

రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్లపై, కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపైన లేదని, పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలను విడుదల చేయాలని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ డిమాండ్ చేసారు. సోమవారం కోటగల్లి ప్రభుత్వ బాలికల హైస్కూల్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా ప్రభుత్వ పాఠశాలల దుస్థితి మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాదు నగరంలో కోటగల్లీ గర్ల్స్ హై స్కూల్ అంటే ఒకప్పుడు మంచి పేరుందని, ప్రస్తుతం పాఠశాలలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో (మిగతా 2లో)







# హత్య కేసును ఛేధించిన పోలీసులు

- లింగంపల్లి శివారులో హత్య నిందితుని అరెస్ట్
- బైక్, నగదు, సెల్ ఫోన్, పాస్ పోర్ట్ స్వాధీనం
- ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు వెల్లడి

**సూర్య సదాశివనగర్**

సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామ శివారులో అక్టోబర్ 31న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు హత్య కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులో గత నెల 31న నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన పిట్ల కృష్ణ (38) దారుణ హత్యకు గురయ్యారు. లింగం పేట మండలం కొర్పోల్ గ్రామానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి హత్య చేసినట్లు ఒప్పుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుడు కృష్ణకు గంగాధర్ అనే వ్యక్తి జక్రాన్ పల్లి మండలం లోని అర్గుల్ గ్రామంలో వ్యవసాయ పనుల కోసం జీతం ఉన్న దగ్గర 2019లో పరిచయం ఏర్పడింద న్నారు. గంగాధర్ అక్కడి నుండి దుబాయ్ వెళ్లి 2023లో ఇంటికి వచ్చారు. మళ్లీ దుబాయ్ వెళ్లేందుకు డబ్బులు (మిగతా 2లో)

# డిప్యూటీ సీఎం ను కలిసి వినతి పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య, ఎల్లారెడ్డి**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే మదన్ మోహన్ సోమవారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా, ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పెండింగ్ బిల్స్‌ను త్వరగా విడుదల చేయాలని డిప్యూటీ సీఎంను కోరారు. అనంతరం బట్టి విక్రమార్క తో మాట్లాడుతూ., ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. మోతే గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన భూమిని సిద్ధం చేశామని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అందుకు సానుకూలంగా స్పందించారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అదనంగా హమాలీలను నియమించు కోవాలని అన్నారు. వరి ధాన్యంలో (మిగతా 2లో)




# విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**నిజామాబాద్ జిల్లా**

◆డిచ్ పల్లి ◆సిరికొండ ◆ధర్పల్లి ◆నిజామాబాద్ ( సౌత్ ) ◆నిజామాబాద్ ( నార్త్ )
◆నిజామాబాద్ రూరల్ ఆర్.సి. ◆నిజామాబాద్ అర్బన్ ఆర్.సి. ◆ఇందల్వాయి
◆బాల్కొండ మండలం ◆నందిపేట్ ◆వేల్పూర్ ◆భీంగల్ ◆జక్రాన్‌పల్లి ◆ఎర్గట్ల
◆ముప్కాల్ ◆డొంకోశ్వర్ ◆ఆలూర్ ◆వర్ని ◆రుద్రూర్
◆చందూర్ ◆మోస్రా ◆సలూర ◆పోతంగల్

**కామారెడ్డి జిల్లా**

◆బిచ్కుంద ◆జుక్కల్ మండలం ◆మద్నూర్ ◆నిజాంసాగర్
◆పిట్లం ◆నసరుల్లాబాద్ ◆పెద్ద కొడపగల్ ◆డోంగ్లీ ◆మహమ్మద్‌నగర్
◆కామారెడ్డి మండలం ◆దోమకొండ
◆రామారెడ్డి ◆తాడ్వాయి ◆పాల్వంచ ◆ఎల్లారెడ్డి రూరల్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి,
2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

సెల్: 72070 10600, 98491 10524

# అంధకారంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభ్యాసం

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయ విమర్శించారు. తరగతి గదుల్లో కనీసం వెలుతురు కోసం లైట్లు లేవని, విద్యార్థులు చీకటిలో విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఉందన్నారు. తరగతి గోడలు నెర్రెలు బాసిన పరిస్థితి ఉందని, ఎప్పుడు కూలిపోతాయో అనే భయంలో విద్యార్థులు ఉన్నారని అన్నారు. ఏడువందల సంఖ్య ఉన్న పాఠశాలలో కేవలం ఆరు టాయిలెట్స్ ఉండటం దారుణమన్నారు. తరగతి గదులకు కిటికీలు సరిగా లేనందున కోతుల బెడదా ఉన్నట్లు విద్యార్థులు తెలిపారన్నారు. గతంలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఒక విద్యార్థిని చనిపోయిందని, ప్రస్తుతం కూడా కరెంటు వైర్లు వేలాడటంపై అధికారులపై మండిపడ్డారు. వెంటనే సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే



ఆదేశించారు. ఉపాధ్యాయులు ఇష్టా రాజ్యాంగ సెలవులు తీసుకోవడం, తరగతి గదుల్లో లేకపోవడం, పిల్లల హాజరు పట్టిక రెండు రోజుల నుండి హాజరు వేయకపోవడంపై మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పెట్టడం లేదని సోమవారం విద్యార్థులకు గుడ్డు, సాంబార్ పెట్టాల్సింది పెట్టకుండా అడిగితే మెస్ బిల్లులు రావడం లేదనడంపై ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. జిల్లా విద్యాధికారి ఏసీ కార్యాలయానికి పరిమితం కాకుండా జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ల పైన అధికార పార్టీ నాయకుల పైన ఉన్న ప్రేమ పేద విద్యార్థుల పట్ల లేదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మన ఊరు - మన బడి అని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలని, ఇంటర్నేషనల్ స్కూల్ విద్యావిధానం అందిస్తామని గొప్పలు పలికి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయింది అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న మిడ్డే మిల్స్ బిల్స్ చెల్లించాలని డిమాండ్ చేసారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సాయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదిశాతం మందిని అదనంగా నియమించుకోవాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు వారి సమస్యలపై ప్రజావాణిలో సమర్పించే అర్జీలను పరిశీలించి వారి పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని, తన పరిధిలో లేని సమస్యలపై ఉన్నతాధికారులకు విన్నవించాలని సూచించారు. సోమవారం వివిధ శాఖలకు చెందిన (67) అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఇంటింటి సర్వే ఈ నెల 6 నుండి



ప్రారంభించడం జరుగుతుందని, ఎన్యుమరే టర్‌లకు పవర్ పాయింట్ ద్వారా మండల స్థాయిల్లో శిక్షణ నిర్వహించాలని అన్నారు. 10 శాతం మందిని అదనంగా ఎన్యుమరేటర్‌లను నియమించుకోవాలని తెలిపారు. సర్వే చేసేందుకు కావలసిన స్టేషనరీ సామాగ్రి సమకూర్చాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ప్రతీ మండలంలో మోడల్ ఇళ్లు నిర్మించాలని తెలిపారు. వరి ధాన్యం సేకరణలో భాగంగా మండల, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటుచేయాలని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్‌లు ధాన్యం కొనుగులు కేంద్రాలను తనిఖీ చేయాలని తెలిపారు. ధాన్యం తేమ శాతం, తూకం, ధాన్యం రవాణా తదితర అంశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. వివిధ పత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలకు సంబంధిత అధికారులు రిజాయిన్డర్స్ సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవానికి కృషి

**- సమన్వయ సమావేశంలో సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి - సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే వినియోగించాలని పిలుపు**

**సూర్య, నిజామాబాద్ 13**

రైతాంగ ప్రయోజనాలే పరమావధిగాతెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవం చేకూర్చేందుకు అన్ని వర్గాల తమవంతు తోడ్పాటును అందించాలని సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కోరారు. జిల్లా కార్యాలయంలో సోమవారం విత్తనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓ లతో చైర్మన్ అధ్యక్షతన నిజామాబాద్, కామారెడ్డితో కూడిన ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశం జరిగింది. 2024-2025 యాసంగి సీజన్ లో విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు ఆయా పంటల సాగుకు అవసరమైన విత్తనాలను సరఫరా చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించి, సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు సాధించేలా నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్రంలో 1976లో ప్రభుత్వం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థను నెలకొల్పిందని గుర్తు చేశారు. తదనుగుణంగానే నాణ్యమైన విత్తనాలకు విత్తనాభివృద్ధి సంస్థ మారుపేరు అనే నమ్మకాన్ని పొందగలిగిందని అన్నారు. అయితే గత ప్రభుత్వ నిర్లిప్త ధోరణి కారణంగా గడిచిన పదేళ్ల కాలంలో విత్తనాభివృద్ధి సంస్థ తన ప్రభావాన్ని కోల్పోయిందని ఆక్షేపించారు. ప్రైవేట్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని, నకిలీ, నాసిరకం విత్తనాలతో అనేక చోట్ల రైతులు మోసపోతూ నష్టాలను చవిచూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లాలోనే యాసంగి సీజన్లో సుమారు ఐదున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారని, లక్షా 20వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయన్నారు. సంస్థ ద్వారా మేలు రకం విత్తనాలను ఉత్పత్తి చేసి, సకాలంలో రైతులకు అందించాలనే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ లక్ష్యానికి వ్యవసాయ, సహకార శాఖలు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా అందించే విత్తనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ రైతులు వీటినే కొనుగోలు చేసేలా అవగాహనను పెంపొందించేలా చొరవ చూపాలని కోరారు. ప్రైవేట్ కంపెనీల విత్తనాలు మొలకెత్తక పెట్టుబడులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. విత్తన చట్టంలో అనేక లొసుగులు నెలకొని ఉండడం వల్లే ప్రైవేట్ కంపెనీలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని చైర్మన్ అన్వేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విత్తన చట్టంలో సమగ్ర మార్పులు తెచ్చేలా చూస్తామన్నారు. రైతులు ప్రైవేట్ కంపెనీల విత్తనాలను కొని మోసపోవద్దని, విత్తనాభివృద్ధి సంస్థ అందించే నాణ్యమైన విత్తనాలనే వినియోగించాలని హితవు పలికారు. అందరి సహకారంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను సీడ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓలు, సీడ్స్ కార్పొరేషన్, ఆగ్రోస్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**సూర్య, మాక్లూర్**

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని ముల్లంగి (బి)గ్రామానికి చెందిన గంగామణి (52)



సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో మంచం తాడుతో దూలానికి ఉరి వేసుకోవడం జరిగిందన్నారు. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణమని ఎస్ఐ పేర్కొన్నారు. భర్త గంగాధర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

**(మొదటి పేజీ తరువాయి)**

అవసరం కావడంతో గంగాధర్ పరిచయం ఉన్న పిట్ల కృష్ణ ధర్మారంకు వెళ్లి దుబాయ్ వెళ్లేందుకు డబ్బులు కావాలని అడగడంతో డబ్బులు లేవు బంగారం ఇస్తానని చెప్పి వారి వద్ద ఉన్న నాలుగు తులాల బంగారం తీసుకున్నాడు. బంగారం అమ్మిన డబ్బులతో జల్సాలు చేశాడు. కృష్ణ వద్ద తీసుకున్న బంగారం ఇవ్వడానికి డబ్బులు లేకపోవడంతో కృష్ణను దుబాయ్ పంపిస్తానని నమ్మబలికాడు. కామారెడ్డి కి రావడంతో మద్యం తాగించి నంబర్లేని పల్సర్ బైక్ పై ఎక్కించుకొని తాడువాయి మండలం కరడుపల్లి, జనగామ మీదుగా లింగంపల్లి శివారులోకి వచ్చారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న కృష్ణ ను తలపై బండరాయితో మోది హత్య చేశాడు. గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్లు పేపర్లో టీవీల్లో రావడంతో మృతుని భార్య లావణ్య సదాశివనగర్ పోలీసులను సంప్రదించారు. గంగాధర్ వద్దకు వెళ్లానని చెప్పిన భర్త రాకపోవడంతో హత్యకు గంగాధర్ కారణం కావచ్చు అని తెలపడంతో సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్, ఎస్సై రంజిత్ గాలింపు చేపట్టారు. పారిపోదామని ప్రయత్నించిన గంగాధర్ను సాంకేతిక పరిజ్ఞానంతో సి సి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు చాకచక్యంగా పట్టుకుని 40 వేల రూపాయల నగదు, పాస్పోర్టు, పల్సర్ బైక్, హెల్మెట్ సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. గంగాధర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ సంతోష్ కుమార్, ఎస్సై రంజిత్, క్రైమ్ పార్టీ పోలీసులు రవి, శ్రీనివాస్, వెంకట్ రాములు, సాయిబాబా, యాదగిరిలను జిల్లా ఎస్పీ సింధు శర్మ అభినందించారు. ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు క్యాష్ అవార్డు అందజేశారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చెత్త లేకుండా జల్లెడ (ప్యాడి క్లీనర్) పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసే ముందు ధాన్యం తేమ శాతం కొలవాలని తెలిపారు. ధాన్యం తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా ప్రతీ బస్తా 40.600 కిలోలు తూకం వేయాలని అన్నారు. తూకం వేసిన బస్తాలను లారీల్లో నింపి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, తహసీల్దార్ జనార్దన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా అవాస్తవ ప్రచారం

**- లింగంపేటలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు లేవు**

**- సిఐ రవీందర్ నాయక్**

**సూర్య, లింగంపేట్**



లింగంపేటలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు లేవని సోషల్ మీడియాలో మొత్తం అవాస్తవ ప్రచారలేనని ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన సోమవారం జంబి హనుమాన్ మందిరం ప్రాంతంలో విలేకరులకు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోని జంబి హనుమాన్ దేవాలయంలో ఫ్లెక్సీ కాలిపోయిన విషయమై సమాచారం మేరకు సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి పరిశీలించారని అన్నారు. ఫ్లెక్సీ కాలిపోయిన మాట వాస్తవమేనని దాని పైన సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో లింగంపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని శాంతి భద్రతలు ఏర్పడిందని పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారని అవాస్తవాలను ప్రచారం చేసారన్నారు. అలాంటి దుష్ప్రచారం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని అన్నారు. ప్రజలు అవాస్తవాలు నమ్మి ఆందోళనకు గురికావద్దని పేర్కొన్నారు. ఆయన వెంట లింగంపేట ఎస్సై అరుణ్, ఏఎస్ఐ ప్రకాష్ నాయక్, కానిస్టేబుల్ జావ్యా నాయక్, సంజీవులు, డాక్టర్ అజయ్ కుమార్, బిజెపి నాయకులు పెద్ది శివయ్య, కంచరి మురళి, తల్వార్ సాయిలు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం

**సూర్య, రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో సోమవారం రోజున కామారెడ్డి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సామాజిక ఆర్థిక సర్వే, వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఎమ్మెల్సీకి సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది. కలెక్టర్ సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రాజేశం, ఎంపీ ఓ రఘురాం, ఎంఈఓ పూర్ణచంద్ర రావు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవానికి కృషి

## - సమన్వయ సమావేశంలో సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి
## - సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే వినియోగించాలని పిలుపు

**సూర్య నిజామాబాద్**



రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవం చేకూర్చేందుకు అన్ని వర్గాల తమవంతు తోడ్పాటును అందించాలని సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కోరారు. జిల్లా కార్యాలయంలో సోమవారం విత్తనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓ లతో చైర్మన్ అధ్యక్షతన నిజామాబాద్, కామారెడ్డితో కూడిన ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశం జరిగింది. 2024-2025 యాసంగి సీజన్ లో విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు ఆయా పంటల సాగుకు అవసరమైన విత్తనాలను సరఫరా చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించి, సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు సాధించేలా నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్రంలో 1976లో ప్రభుత్వం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థను నెలకొల్పిందని గుర్తు చేశారు. తదనుగుణంగానే నాణ్యమైన విత్తనాలకు విత్తనాభివృద్ధి సంస్థ మారుపేరు అనే నమ్మకాన్ని పొందగలిగిందని అన్నారు. అయితే గత ప్రభుత్వ నిర్లిప్త ధోరణి కారణంగా గడిచిన పదేళ్ల కాలంలో విత్తనాభివృద్ధి సంస్థ తన ప్రభావాన్ని కోల్పోయిందని ఆక్షేపించారు. ప్రైవేట్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని, నకిలీ, నాసిరకం విత్తనాలతో అనేక చోట్ల రైతులు మోసపోతూ నష్టాలను చవిచూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లాలోనే యాసంగి సీజన్లో సుమారు ఐదున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారని, లక్షా 20వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయన్నారు. సంస్థ ద్వారా మేలు రకం విత్తనాలను ఉత్పత్తి చేసి, సకాలంలో రైతులకు అందించాలనే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ లక్ష్యానికి వ్యవసాయ, సహకార శాఖలు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా అందించే విత్తనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ రైతులు వీటినే కొనుగోలు చేసేలా అవగాహనను పెంపొందించేలా చొరవ చూపాలని కోరారు. ప్రైవేట్ కంపెనీల విత్తనాలు మొలకెత్తక పెట్టుబడులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. విత్తన చట్టంలో అనేక లొసుగులు నెలకొని ఉండడం వల్లే ప్రైవేట్ కంపెనీలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని చైర్మన్ అన్వేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విత్తన చట్టంలో సమగ్ర మార్పులు తెచ్చేలా చూస్తామన్నారు. రైతులు ప్రైవేట్ కంపెనీల విత్తనాలను కొని మోసపోవద్దని, విత్తనాభివృద్ధి సంస్థ అందించే నాణ్యమైన విత్తనాలనే వినియోగించాలని హితవు పలికారు. అందరి సహకారంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను సీడ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓలు, సీడ్స్ కార్పొరేషన్, ఆగ్రోస్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కానిస్టేబుల్
## సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి చెందిన కానిస్టేబుల్ సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో 22 సివిల్ బ్యాచ్‌కు చెందిన మెన్ వుమెన్ బ్యాచ్ తరపున రూపాయలు 90000 ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నగదును మృతుని భార్యకు అందజేసినట్లు బ్యాచ్ సభ్యులు తెలిపారు. తోటి మిత్రుని కోల్పోవడం ఎంతో బాధగా ఉందని తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. అందరితో కలుపు గోలుగా ఉండే మంచి మిత్రుడు నీ కోల్పోవడం బాధగా ఉందన్నారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో2002 బ్యాచ్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్‌లుఉన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామానికి చెందిన సింగసాని గంగారం గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయి బాబా వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు స్ఫూర్తితో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో గోస్కె గణపతి, కోర్వి ఎల్లప్ప, నీరడి హన్మాండ్లు, కొయ్యల రాజగౌడ్, కర్రెచెవుల రాజు, పెంట అంజయ్య, పెంట నారాయణ, కమ్మరి భాస్కర్, గౌలపల్లి మల్లేష్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్ర సర్వేపై శిక్షణ

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న టువంటి కుటుంబ సమగ్ర సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చినట్లు తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలు మండలంలోని ప్రభుత్వ పాఠశాల విధులు నిర్వహిస్తున్నటువంటి 32 మంది ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబ సమగ్ర సర్వేలో చేపట్టే వాటి యొక్క విధి విధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ శ్రీనివాస్, ఎంపీ ఓ రఫీ అహ్మద్, పిఆర్టియు మండల అధ్య క్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ముఖ్య సమావేశం

**సూర్య కమ్మర్పల్లీ**



కమ్మర్పల్లీ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశ కార్యక్రమం నిర్వహించి, అందులో భాగంగా ముఖ్య సమావేశ కార్యక్రమం ఏమిటంటే సామజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ మరియు సామజిక సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కుల సర్వే గూర్చి ఎన్నిమారేటర్లకు, సూపర్‌వైజర్లకు, టిఓటి వాళ్లతో శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , తహసీల్దార్, ఎంఈఓ, ఎంపీఓ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, వివో ఏలు మరియు సర్వే సూపర్వైజర్లు పాల్గొన్నారని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలపడం జరిగింది.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య మాక్లూర్**



మండలంలోని వల్లాభపుర్ గ్రామంలో పశువులకు సోమవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు వైద్యాధికారులు కిరణ్ దేశ్పందే, ఉమామ సహేర్ తెలిపారు.సుమారు 330 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశమన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది వినిత,కల్యాణి,పాషా, గంగాధర్, పుష్ప,మహేశ్వరి,గోపాలమిత్ర సుధీర్,పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాలి

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ మద్దతు ధరను ప్రకటించడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవాలని ఐకెపి ఎపిఎం చిన్నయ్య అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని బాగేపల్లి, దండిగుట్ట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా, ప్రభుత్వం అందిస్తున్నటువంటి మద్దతు ధరకే అమ్ముకోవాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి 2300 రెండవ రకం ధాన్యానికి 2980 రూపాయల ధరను ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు భాస్కర్, శివకుమార్, మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్, సాయిలు, మహిళా గ్రామ సంఘం అధ్యక్షురాలు సుచరిత, రైతులు సాయిబాబా గౌడ్, శీను, లక్ష్మన్, రాంబాబు, సిఏలు, మహిళా సంఘ సభ్యురాలు తదితరులు ఉన్నారు.

## 40% పెరిగిన వసతి గృహాల డైట్ కాస్మోటిక్ చార్జీలను వినియోగించుకోండి

### - విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పరిధిలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ సందర్శించారు. ఈ సందర్భంగా మాటాడుతూ., ప్రభుత్వం 40% పెంచిన కాస్మోటిక్ డైట్ చార్జెస్ ను ప్రతి ఒక్క విద్యార్థి ఉపయిగించుకుంటూ మంచి క్రమశిక్షణతో ఎప్పటికప్పుడు తమను తాము మానసికంగా గాను దృఢత్వంగా గాను, చదువు విషయం లో ముందుగా రాణించాలని, ఆడపిల్లలకు స్టేట్ గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్ అన్ని రంగాలలో మంచి అవకాశాలను కలిపిస్తుందని ఇటువంటి అవకాశాలను విద్యార్థిని విద్యార్థినిలు అందరూ సద్వినియోగం చేసుకుంటూ ఒక ఐఏఎస్ గాని ఐపిఎస్ గాను కావాలంటూ ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గంగ సుధా, విద్యార్థిని విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన అంటే అరెస్టుల ప్రభుత్వం తీరుపై మండిపడ్డ సర్పంచులు

**సూర్య లింగంపేట్**



ప్రజా పాలన అంటే అరెస్టుల,మాజీ సర్పంచులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ సర్పంచులు తుమ్మలపల్లి ధనలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం తీరుపై మండపడ్డారు.మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల కోసం శాంతియుతంగా ముఖ్యమంత్రిని కలిసి గ్రామ అభివృద్ధి కోసం తాము ఖర్చుచేసిన డబ్బులు ఇప్పించాలని కోరడానికి వెళ్తే,లింగంపేట్ పోలీసులు ముందస్తుగా అర్ధరాత్రి అరెస్టు చేయడం శోచనీయమన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బులు ఇవ్వాలని కోరితే అరెస్టు చేయిస్తారని ప్రశ్నించారు.మాజీ సర్పంచ్ లు అంత అప్పులు తెచ్చి ఆస్తులు అమ్మి బార్య పిల్లలు బంగారం తాకట్టు పెట్టి పనులు చేపట్టారని తెలిపారు.రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత గ్రామపంచా యతీలు అధ్వాన్యంగా మారాయని పేర్కొన్నారు.తమకు రావాల్సిన పెండిం గులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తాము గ్రామాల్లో అభివృద్ధి కోసం ఖర్చుచేసిన బిల్లును విడుదల చేయాలని ఆయన డిమాండ్ లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు బండి కవిత నరసింహులు,బొల్లు శ్రీకాంత్ ఉన్నారు.

## ప్రమాదవశాత్తు రైలు కిందపడి వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి గ్రామానికి చెందిన జీడి సిద్దయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, రైల్వే పోలీసులు తెలిపారు. సిద్దయ్య ఆదివారం హైదరాబాదులోని తన సోదరుని ఇంటికి వెళ్లే క్రమంలో రైలులో వెళ్లి ప్లాట్ ఫామ్ పై దిగే సమయంలో కాలుజారి రైలు కింద పడడంతో తీవ్ర గాయాలు కాగా రైల్వే పోలీసులు సమీప ఆస్పత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు మృతుని కుమారుడు విట్టల్ పాల్ చెప్పారు.

# హత్య చేసిన వారే సానుభూతి తెలుపుతున్నారు

## - ప్రశాంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ డీసీసీ అధ్యక్షులు

**సూర్య నిజామాబాద్**



సర్పంచుల సమస్యలపై బిఆర్ఎస్ నాయకులు స్పందించిన విధానం హాస్యాస్పదంగా ఉందని, ముఖ్యంగా బాల్కొండ ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి సర్పంచుల సమస్యలపై మాట్లాడుతుంటే హత్య చేసిన వారే సానుభూతి తెలుపుతున్నట్టు ఉందని డీసీసీ అధ్యక్షులు మానాల మెహన్ రెడ్డి ఆరోపించారు. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రెండు సంవత్సరాలు సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టి, ఉద్యమాలు చేసిన సర్పంచులను జైల్లో పెట్టించిన చరిత్ర టిఆర్ఎస్ నాయకులదని అన్నారు. ఇప్పుడు ప్రశాంత్ రెడ్డి సర్పంచుల సమస్యలపై మాట్లాడడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు వుందని మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సర్పంచులు ఒక్కసారి ఆలోచించాలని గతంలో మీకు ఇలాంటి ఇబ్బందులు కల్పించిన వారే ఇప్పుడు మీ సమస్యల పట్ల స్పందిస్తున్నారని, బిల్లులు డబ్బులు ఆలస్యం కావడానికి కారకులు ఎవరో ఆలోచించుకోవాలని సూచించారు. కచ్చితంగా సర్పంచుల సమస్యలపై ప్రభుత్వం ముందుకు వస్తుందని, గతంలో ఏడు లక్షల కోట్ల అప్పుతో పాటు 60వేల కోట్ల బకాయిలను మిగిలిచిన ఘనత టీఆర్ఎస్ పార్టీదని అన్నారు. అందులో సర్పంచ్ల బిల్లులు ,కాంట్రాక్టర్ల బిల్లులు, ఎంపీటీసీలకు ఇచ్చిన నిధులు, ఫీజు రియంబర్స్మెంట్, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి లాంటి ఎన్నో బకాయిలను పెండింగ్ లో పెట్టిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఐదు, ఆరు నెలలోనే కొద్ది కొద్దిగా పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లిస్తుందని, సర్పంచ్ల సమస్యలకు కారకులైన వారే ప్రస్తుతం వారి సమస్యల గురించి మాట్లాడడమనేది వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో సర్పంచులు తమ ఆస్తులు అమ్మి ప్రజలకు మంచి పనులు చేశారని, అప్పటి పాలకులకది కనబడలేదని అందుకే మీ బకాయిలు చెల్లించలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి సమస్య పట్ల అవగాహన ఉందని, సర్పంచుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలిపారు. సర్పంచు సమస్యలకు కారకులు ఎవరు అనేది ఒక్కసారి సర్పంచులు ఆలోచన చేసుకోవాలని, సర్పంచ్ లకు రావాల్సిన బిల్లులు పెండింగ్ పెట్టిన ప్రశాంత్ రెడ్డి వాస్తవాలను తెలపాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద సర్పంచుల బిల్లులు చెల్లించే ప్రణాళిక వుందని, న్యాయం జరుగుతుందని డీసీసీ అధ్యక్షులు మోహన్ రెడ్డి వెల్లడించారు.

## వరి ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలి

**సూర్య- బిక్కనూర్**



వరి ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలని, మండలంలోని బస్వాపూర్ సొసైటీ చైర్మన్ మద్ది స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన సొసైటీ పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని, సొసైటీ కి సంబంధించిన రెండు సంవత్సరాల పెండింగ్ లో ఉన్న కమిషన్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే వరి ధాన్యపు కొనుగోళ్లను వేగవంతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఎర్ర పాతూరి రాజిరెడ్డి, గౌరీ గారి సుధాకర్ రెడ్డి, అద్దంకి నర్సింలు, గౌరీ గారి రామ్ రెడ్డి, మోతే కృష్ణారెడ్డి, మోతే రాజిరెడ్డి,సొసైటీ సిఈఓ మహేశ్వరి ఉన్నారు

## సిద్దిరామేశ్వర ఆలయంలో కార్తీక మాస పూజలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో కార్తీక మాస తొలి సోమవారం సందర్భం గా ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా మం డలం నుండే కాకుండా వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో సాముహిక కార్తీక మాస వ్రతాలు నిర్వహించారు. సాయంత్రం దీపాలను ఆలయ ఆవరణలో వెలిగించారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యానిర్వాహణాధికారి పద్మ శ్రీధర్ తెలిపారు

## ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం

### - అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్

**సూర్య, నిజామాబాద్**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఇందల్వాయి మండలం సిర్నాపల్లి, ధర్పల్లి మండల కేంద్రంతో పాటు హొన్నాజీపేట్, సీతాయిపేట్, సిరికొండ, పెద్దవాల్గోట్, గడ్కోల్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా నెలకొల్పిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సోమవారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. కాంటా చేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని రైతులకు సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

## కాచాపూర్‌లో రేషన్ షాపు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు అందజేస్తున్న ఉచిత బియ్యాన్ని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా, సమయపాలన పాటించి అందించాలన్నారు. వచ్చే నెలలో రేషన్ దుకాణాలలో సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, వైస్ చైర్మన్ పాపనోళ్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, పార్టీ నాయకులు అంకం రాజు, బైండ్ల దశరథం, రాజా గౌడ్, అమృతరావ్,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కమ్మరి అశోక్, రేషన్ షాపు డీలర్ కమ్మరి వాసవి అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్థిక సాయం

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ సోమవారం హైదరాబాద్ లోని ఎల్లారెడ్డి మండలానికి చెందిన పలువురు హైదరాబాద్లో నీ పలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందిం చాలని కోరారు. ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల వెంకటాపూర్ గ్రామానికి చెంది నా మహేందర్ కుమారుడు హార్ట్ ప్రాబ్లమ్ తో అదేవిధంగా సాతెల్లి గ్రామా నికి చెందిన పుట్ట నాగయ్య చిన్న కుమారుడు కరెంట్ షాక్ తగలడంతో ఉస్మాని యా లో ఎల్లారెడ్డి పట్టణంలోని నాలుగో వార్డ్ కు చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగం శంకరయ్య కోడలు యశోద హాస్పిటల్లో అనారో గ్యంతో చికిత్సలు పొందుతూన్న విషయం తెలుసుకొని వారికి పరామర్శించి తల 5,000 రూపాయల ఆర్థిక సాహయం అందించి మనోధైర్యం కల్పించినట్లు తెలిపారు.



## సిసి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని పలు వార్డులలో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ సోమవారం పరిశీలించారు పట్టణంలోని 8, 9, 10వ వార్డుల పరిధిలో సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఏఈ వినోద్, కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, పోచయ్య సుభాష్ అప్ప తదితరులు ఉన్నారు.


## ఓయూ దూరవిద్య పీజీ ప్రవేశాల గడువు పొడగింపు

**సూర్య కామారెడ్డి**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దూరవిద్యా విధానంలో పీజీ కోర్సులతో పాటు పీజీ డిప్లొమా కోర్సులు చేయాలనుకునేవారి కోరకు 2024-25 విద్యా సంవత్సరం కోసం దూరవిద్య ప్రవేశాలకు ప్రొ. జీ రామ్‌రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రవేశాల గడువు పొడగించింది.ఇందులో ఎంబీఏ, ఎంసిఏ,ఎంఏ, ఎమ్మెస్సీ, డిప్లొమా కోర్సులు ఉన్నాయి. వీటికి సంబంధించి దరఖాస్తులు నవంబరు 15, 2024 వరకు అప్లయ్ చేసుకోవచ్చని కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్ , సమన్వయ కర్త డా సుధాకర్ తెలిపారు.కోర్సులు,ఎంబీఏ,ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ,ఎంఏ - ఫిలాసఫీ, సోషియాలజీ, పబ్లిక్ పర్సనల్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్స్ కోర్సులు ఉన్నాయి.ఎంఏ లాంగ్వేజెస్ - ఉర్దూ, హిందీ, తెలుగు, సంస్కృతం, ఇంగ్లిష్ఎంఏ- ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, చరిత్ర, సైకాలజీ ఎంకామ్, ఎమ్మెస్సీ (మ్యాథమెటిక్స్), ఎమ్మెస్సీ (స్టాటిస్టిక్స్),పీజీ డిప్లొమా - మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్, బయో ఇన్ఫర్మాటిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఎన్ట్రప్న్యుయర్షిప్ డెవలప్మెంట్ దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్: www.oucde.netమరిన్ని వివరాలకు 9440356276, 9182304067 నెంబర్ లకు ఉదయం 11:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు

## వివిధ గ్రంథాలయాలను సందర్శించిన నూతన చైర్మన్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, బిబి పేట్, దోమకొండ, మాచారెడ్డి, భిక్నూర్ మండల కేంద్రాల్లోని గ్రంథాలయాలను నుతనంగా ఎన్నికైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., నూతన గ్రంథాలయ భవనాలకు ఆధునికరించడానికి ప్రభుత్వంతో త్వరలో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ప్రతి గ్రంథాలయంలో అవసరమైన మేరకు స్టడీ మెటీరియల్స్ అందించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే చాలామంది దాతలు ముందుకు వస్తున్నారని, వారి ద్వారా గ్రంథాల యాలకు ఎలాంటి లోటు రాకుండా చూస్తామని అన్నారు. అనంతరం జిల్లా యూత్ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ., తన సొంత నిధులతో కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రంథాలయానికి ఇంటర్నెట్ కలెక్షన్ తో పాటు వైఫై ని ఏర్పాటు చేస్తానని, ప్రతి గ్రంథాలయానికి తన వంతు విరాళంగా పదివేల రూపాయల చొప్పున అందించామని, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు, సాహితీ వేత్తలకు గ్రంథాలయాలు అన్ని విధాలుగా ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ, రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, మేధావులు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రతి గ్రంథాలయంలో మరుగుదొడ్లు మరియు తాత్కాలిక మౌలిక వసతులు వెంటనే షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా సమకూర్చుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువత భవిష్యత్తు కోసం స్కిల్ యూనివర్సిటీలు, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లాలోనీ అన్ని గ్రంథాలయాలను రోల్ మోడల్ గా తీర్చిదిద్ది నిరుద్యోగ యువతకు అవసరమయ్యే అన్ని స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉండేలా ప్రయత్నం చేస్తామన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలంలోని పిప్రి గ్రామంలో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులు తమ వడ్లను ఏ-గ్రేడ్ ధాన్యం ధర రూ.2320, బి-గ్రేడ్ రూ.2300, చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ అధికారులు, రైతులకు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐకేపి సీసీ గడాల రఘుపతి,వీడీసీ అధ్యక్షుడు లింబన్న, అశోక్, సొసైటీ డైరెక్టర్ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అరిగెల జనార్ధన్ , రంజిత్, జేమ్స్, గొల్ల మల్లేష్,రాజేందర్ గౌడ్,గ్రామ మాజీ సర్పంచ్ ఎస్పీ ప్రవీణ్ కుమార్, గోలి శ్రీకాంత్, రాజేష్, ఐకేపీ వివో ఏలు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వేలో అంగన్వాడీ ఉద్యోగులను మినహాయించాలి

## - అంగన్వాడి టీచర్ల 5 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**సూర్య, నిజామాబాద్**

కులగణన సర్వే నుండి అంగన్వాడి ఉద్యోగులను మినయించాలని, మినీ నుండి మెయిన్ టీచర్ గా మారిన బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహన్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట అనంతరం జిల్లా కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూర్జహాన్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవగంగు, స్వర్ణ లు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా మినీ అంగన్వాడీ టీచర్సు 2024 జనవరి 1నుండి మెయిన్ బడీ టీచర్స్ గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో 4వేల మంది అంగన్వాడీ టీచర్స్ బతుకులు ఇప్పటికైనా



బాగుపడే అవకాశం లభించిందని, వెట్టి చాకిరీ నుండి విముక్తి అయ్యామని, పెరిగిన వేతనం ఆర్థికంగా కుటుంబ అవసరాలకు ఎంతగానో తోడ్పడుతుందని సంతోషపడ్డామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల నిరాశే మిగిలిందని మార్చి, ఏప్రిల్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ 5నెలల వేతనాలు పాత పద్ధతిలో సగం వేతనాలే చెల్లించారని తెలిపారు. తమ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు, ఐసీడీఎస్ మంత్రి గ వినతి పత్రాలు ఇచ్చినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారంపై అధికారులను అడిగితే ఆర్థిక శాఖ ట్రెజరీలో నాలుగు వేల మందిని మెయిన్ టీచర్స్ గా గుర్తించినట్లు అప్డేట్ కాలేదని చెప్తున్నారని వెల్లడించారు. దీంతో నాలుగు వేల మంది అంగన్వాడీ టీచర్స్ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వే నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నన్నేసాబ్, వాణి, రాజ్యలక్ష్మి, యమున, మంజుల, భాగ్య, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ

**సూర్య మోర్తాడ్**

మండలంలోని దోన్పాల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు గాను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాములు భూమి పూజ చేశారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవ తీసుకొని నిధులు మంజూరి చేయించి, గ్రామ అభివృద్ధి పనుల కోసం భూమి పూజ కార్యక్రమం చేపట్టడం పై గ్రామస్తులు సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం ముత్యాల రాములు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ మంజూరైనా నిధులు వాటి వివరాలను తెలిపారు. ఎస్సి మాల సంఘం వంట గది షెడ్డు నిర్మాణం కోసం 3 లక్షలు, మాదిగ సంఘం వంట గది షెడ్డు నిర్మాణం కోసం 3 లక్షలు, పర్స సంఘం మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం 5 లక్షలు, రాంనగర్ వడ్డెర కాలనీ సంఘం ప్రహరీ గోడ నిర్మాణం కోసం 3 లక్షలు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆయా సంఘ పెద్దలు, సంఘ సభ్యులు సునీల్ కుమార్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వ మని,



ప్రజల ఆకాంక్షల మేరకే పని చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యల పై సునీల్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని రాములు స్పష్టం చేశారు. ఏదైనా గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం సమస్య విన్నవించుకోవడమే ఆలస్యం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేపించే మనస్తత్వం సునీల్ కుమార్ దని తెలిపారు. మీకు నేనున్నానని భరోసా కల్పించడమే కాకుండా అభివృద్ధి పనులు ముందుకు సాగేల సహాయ సహకారాలు అందిస్తున్న సునీల్ కుమార్ కు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వై శ్రీ గంగారెడ్డి, గడ్డం అనీల్ రెడ్డి, గడ్డం రవి,. సాయి ప్రసాద్,. కిషన్, నారాయణ,. దేవేందర్, తరుణ్, శ్రీనివాస్,. రణీత్, దేవదాస్ పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని పలు గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని సబ్ సెంటర్లను గుడితండ, ఎల్లారెడ్డి పల్లి తండ, శేరి శంకర్ తండ ప్రాంతాలలో ప్రారంభించడం జరిగింది. వరిధాన్యం కొనుగోలు సెంటర్లను సంఘం అధ్యక్షులు కంది శివరాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యా నాయక్, వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, డైరెక్టర్లు లంబాడి మాలి, బండారి చిన్న సాయిలు, సీఈఓ సాయిలు, సిబ్బంది, ఏవో రజిత పాల్గొన్నారు. తండ పెద్దలు, రైతులు, హమాలీలు కూడా ఈ కార్యక్రమానికి హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రామేశ్వర ఆలయంలో ఘనంగా కార్తీక దిపోత్సవం

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని రామేశ్వర ఆలయంలో ఆలయ బ్రాహ్మణుల చేత ఘనంగా కార్తీకమాస పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీకమాసం పూజలు చేసిన భక్తులు మహిళలు దీపాలు సహస్ర దిపోత్సవంలో పాల్గొని దీపాలను వెలిగించారు.కొంత మంది భక్తులు నెయ్యి,పిండి దీపాలను వెలిగించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజుకుమార్ మాట్లాడుతు పరమశివుడికి ఎంతో ఇష్టమైన మాసం కార్తీక మాసమన్నారు.ఈ నెలలో పుష్కరిణిలో స్నానం చేసి శివుడిని దర్శించుకుని మారేడు ఆకులుతో శివుడికి అర్చన చేసి దీపాలు వెలిగిస్తే అన్ని శుభాలే జరుతాయని అన్నారు.అంతేకాదు కృష్ణా నదిని తల్లిగా భావించి దీపదానం చేయడం చాలా శ్రేయస్కరమన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# నేడు అబ్కారిశాఖలో వాహనాల వేలం

**సూర్య, భీమ్‌గల్**

భీమ్‌గల్ అబ్కారి శాఖ కార్యాలయం లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయడం జరుగుతుందని అబ్కారి సీఐ వేణు మాధవ్ రావు తెలిపారు. నేడు కార్యాలయం ఆవరణలో వేలం వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు కార్యాలయానికి వచ్చి వేలంలో పాల్గొనాలని సీఐ కోరారు.

# తెలంగాణ రాష్ట్ర రైతాంగం సుభిక్షంగా ఉండాలి

## తెలంగాణ ఆప్కాబ్ మార్కెట్ చైర్మన్ మార గంగారెడ్డి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర రైతాంగం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అబ్కాబ్ మార్క్ పేడ్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక కార్తీక మాస పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. కొంతమంది ప్రతిపక్ష పార్టీలు పని లేక పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు 10 సంవత్సరాలు అధికారం ఇచ్చిన ప్రజలకు ఏమి చేశారని అప్పుల పాలు ,తిప్పల పాలు చేశారన్నారు . వారికి మాట్లాడే నైతిక హక్కు కూడా లేదని అన్నారు. తెలంగాణ ప్రజలు ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే అప్పుల తెలంగాణగా మార్చారన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొడతారని అన్నారు. ఆయనతో పాటు రామారెడ్డి మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, పోసానిపేట మాజీ సర్పంచ్ గీ రెడ్డి మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు అనీఫ్ మహమ్మద్ పాల్గొన్నారు.

# యూనివర్సిటీ లెవల్ క్విజ్ పోటీలు

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో సోమవారం యూనివర్సిటీ లెవెల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. మ్యాథమెటిక్స్ , స్టాటిస్టిక్స్ క్విజ్ పోటీలకు అర్హత గల విద్యార్థుల కోసం సెలక్షన్ ప్రాసెస్ నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థినీ , విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. వీరిలో 3 విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ ప్రోగ్రాం నిర్వహించడానికి యూనివర్సిటీ అకాడమిక్ కన్సల్టెంట్ శ్రీ సందీప్ యూనివర్సిటీ తరుపున పర్యవేక్షకునిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, అకాడమిక్ ప్రిన్సిపల్ మనోజ్, మ్యాథ్స్ రాజేందర్, స్టాటాస్టిక్ రాజు, మ్యాథ్స్ రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌక దారుల దుకాణము షాప్ ప్రారంభం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో చౌక దారుల దుకాణము షాప్ నంబర్ 20 ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట గిర్దవార్ లక్ష్మయ్య , జూనియర్ అసిస్టెంట్ నజీముద్దీన్ రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల ఆనందానికి కారణమైంది మరియు తదుపరి రేషన్ సరఫరా వ్యవస్థ మరింత సులభతరం అవుతుందని అధికారులు తెలియజేశారు.

# తూకంలో తరుగు తీసి రైతులను నష్టపర్చోద్దు

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి తూకంలో తరుగు తీయోద్దని, తరుగు పేరుతో రైతులను నష్టం చేయొద్దని మండల మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మండలంలోని మెల్లకుంట తండా గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలులో తరుగు తీసి రైతులను నష్టపరచవద్దని ,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కూడా తరుగు తీయద్దని చెప్పడం జరిగిందన్నారు.వరి ధాన్యం కొనుగోలు ఇప్పటికే చాలా ఆలస్యమైందని, రైతులు అకాల వర్షాలతో నష్టపోయారని తరుగు తీసి మరింత నష్టం కలిగించద్దని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆయన అధికారులను కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని రామక్కపల్లి, మాసాని పల్లి పల్లి, గ్రామాలలో సోమవారం బాధిత కుటుంబాలను మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి పరామర్శించారు.రామక్కపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు సుధాకర్ తల్లి గుండెపోటుతో మృతిచెందడంతో సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం మాసాని పల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వరిగె యాదగిరి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వరిగే యాదగిరి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని దీమా కల్పించారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య ఎడపల్లి**



ఎడపల్లి మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి,నాయకులు బంజ కామప్ప ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు సోమవారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి శ్రీనివాస్,మస్కూర్ గంగాధర్,రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసిన ఎంపీడీవో

**సూర్య, లింగంపేట్**



లింగంపేట మండలంలోని వివిధ గ్రామాలకు సోమవారం ఉచిత చేప పిలలు పంపించడం జరిగిందని ఎంపీ డీవో నరేష్ తెలిపారు. ఆయన సోమవారం లింగంపేట మండలంలో 15 సొసైటీల పరిధిలో 63 చెరువుల గాను 8 లక్షల 50 వేల చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. 15 సొసైటీలో పరిధిలో 1200 మంది మత్స్యకారులు చేపలు పట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నార న్నారు.మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిని చేస్తున్నప్పటికి వాటిని కాపాడే బాధ్యత పెంచే బాధ్యత మత్స్యకారులదే అన్నారు. పోల్కంపేట్ గ్రామంలోని చౌదరి చెరువులో చేప పిల్లలను మత్స్యకారులు వదిలారు.ఈ కార్యక్రమంలో లింగంపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిల్లా డైరెక్టర్ బెస్త సాయిలు. మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సాయికుమార్,శబరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దూరిశెట్టి అశోక్,జిల్లా మత్స్య పరిశ్రమక శాఖ ఫీల్డ్ ఆఫీసర్ సురేష్,సిబ్బంది శ్వేత, నరేష్,జిల్లా డైరెక్టర్లు సాయిలు గ్రామపంచాయతీ కార్యదర్శులు మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు